www.jananinadam.com
RNI NO:TGTEL/25/A0870
Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

జిల్లా వారిగా విలేకర్లు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న జననినాదం తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను.
సంప్రదించాల్సి నెంబర్
9550100197,9490111460

శనివారం 20-06- 2026
సంపుటి: 2 సంచిక: 56
ఆసిఫాబాద్ Asifabad
హైదరాబాద్ Hyderabad
ఎడిటర్ : జాధవ్ రోహిదాష్
Editor: JADAV ROHIDAS
పేజీలు : 04
వెల: రూ.2.00
Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com



## కస్టోడియల్ మరణాలపై మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు

**భోపాల్19:** పోలీసుల అదుపులో జరుగుతున్న మరణాలపై మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు నిచ్చింది. కస్టడీలో కొట్టి చంపడం పోలీసుల అధికారక విధి కాదని స్పష్టం చేసింది. నిందితులైన పోలీసులను శిక్షించడానికి ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి అవసరం లేదు. సభ్య సమాజంలో కస్టడీ మరణం ఘోరమైన నేరమని వ్యాఖ్యానించింది.ఒక కస్టోడియల్ మృతి కేసులో పోలీసుల పిటిషన్ ను కొట్టివేస్తూ జస్టిస్ గజేంద్రసింగ్ తీర్పు వెలువరుస్తూ, థర్డ్ డిగ్రీ ప్రయోగించడం, రికార్డులు ఫోర్జరీ చేయడం పోలీసుల విధి నిర్వహణ కిందకు రావని పేర్కొన్నారు.



## ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే వీపులు సున్నం చేస్తాం సీఎం రేవంత్

**హైదరాబాద్ 19:** హైదరాబాద్‌లోని గుర్రంగూడ ఎకో పార్క్‌లో వనమహోత్సవాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ భూముల రక్షణ, కబ్జాల నిరోధానికి ఏర్పాటు చేసిన 'హైడ్రాపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా పేద ప్రజలను కాదని, పెద్ద కబ్జాదారులను లక్ష్యంగా చేసుకుంటుందని స్పష్టం చేశారు.ఎల్బీనగర్‌లో పదేళ్లుగా అభివృద్ధి లేదని, గుర్రంగూడ ఎకో పార్కును కబ్జా చేయాలని చూసినా 424 ఎకరాల భూమిని కాపాడామని తెలిపారు. దేవుడి భూములను కూడా వదలడం లేదని, ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే వీపులు సున్నం చేస్తామని హెచ్చరించారు.



## మైనర్ల డ్రైవింగ్ను క్షమించేది లేదు

**స్కూల్ పిల్ల భద్రతపై యాజమాన్యాలదే బాధ్యత**
**స్కూల్ యాజమాన్యాలతో భేటీఓ సిపి సజ్జన్నార్**

హైదరాబాద్,జూన్19:
మైనర్లు డ్రైవింగ్ చేస్తే అస్సలు క్షమి ంచమని హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పష్టం చేశారు.



## గాంధీ సరోవర్ ప్రాజెక్టు కు అనుమతి

**కేంద్రమంత్రి, రక్షణ శాఖ అధికారులకు సీఎం రేవంత్ కృతజ్ఞతలు**

2లో

**హైదరాబాద్19:** మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్ నగరంలోని బాపూ ఘాట్ వద్ద తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన గాంధీ సరోవర్ ప్రాజెక్టు పనులను చేపట్టేందుకు అనుమతి మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రిరాజ్నాథ్ సింగ్ కి, భారత సైన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు అనుమతి లభించడం, తెలంగాణ ప్రభుత్వ విజన్ లక్ష్యాలను సాధించడంలో ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. మూసీ నది సమగ్ర పునరుజ్జీవనం, నదీ తీర ప్రాంతాల అభివృద్ధి, అలాగే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే పర్యావరణ, సాంస్కృతిక, సామాజిక వనరుల సృష్టి దిశగా ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు ఈ నిర్ణయం మరింత బలాన్ని చేకూరుస్తుందని వ్యాఖ్యానించారు.

ఈ ప్రాజెక్టు ద్వారా మూసీ నది పరివాహక



## రాహుల్ గాంధీ పుట్టినరోజు నాడే కాంగ్రెస్ 'రైతు డిక్లరేషన్'ను రేవంత్ సర్కార్ బొంద పెట్టింది

**-మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు**

**సిద్దిపేట19:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు గారు సిద్దిపేట క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ కేబినెట్ తీసుకున్న వ్యవసాయ వ్యతిరేక నిర్ణయాలను, అసంపూర్తిగా ఉన్న రైతుబంధు, నిలిచిపోయిన రైతుబీమా తదితర అంశాలను ఆయన తీవ్రంగా మండిపడ్డారు.మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డిరు రాహుల్ గాంధీ జన్మదినం రోజే కాంగ్రెస్ 'రైతు డిక్లరేషన్'ను బొందపెట్టారు. వరంగల్లో రాహుల్ గాంధీ ప్రకటించిన డిక్లరేషన్లో అన్ని పంటలకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించారు. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి గారు బోనస్ లేదు, అన్ని పంటలను రాష్ట్ర ప్రభుత్వం మద్దతు

## రాష్ట్రంలో ప్రభుత్వం కాదు.. మాఫియా నడుస్తోంది.

**.కాంగ్రెస్ పాలన చూసి ప్రజలు పూర్తిగా విసిగిపోయారు**
**ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణలో ఎగిరేది గులాబీ జెండానే**
**ఇప్పటినుంచే కార్యకర్తలే కథానాయకులై కదంతొక్కాలి ఎస్.ఐ.ఆర్ లో అర్హులైన ఓట్లు తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోండి**
**పార్టీ సభ్యత్వ నమోదును యాప్ ద్వారా ఇంటింటికి వెళ్లి విజయవంతం చేయండి**



**మల్కాజ్ 19:** మల్కాజ్ గిరి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్రాష్ట్రంలో గత రెండున్నరేళ్లుగా ప్రభుత్వం నడవడం లేదని, కేవలం మాఫియా మాత్రమే రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రాష్ట నలుమూలలా ఎవరిని కదిలించినా కాంగ్రెస్ అరాచక పాలనపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని, అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడొచ్చినా తెలంగాణలో ఎగిరేది ముమ్మాటికీ గులాబీ జెండా మాత్రమేనని స్పష్టంచేశారు. ఏ ఎన్నికలొచ్చినా పార్టీ గెలుపు కోసం కార్యకర్తలే కథానాయకులై కదంతొక్కాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.



## రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**నిర్వహించిన మంత్రి పొన్నం**

**హైదరాబాద్ 19:** మినిస్టర్ క్వార్టర్స్ లో కాంగ్రెస్ అగ్ర నాయకులు, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను మంత్రి పొన్నం ప్రభాకర్ నిర్వహించారు. కాంగ్రెస్ నాయకు, కార్యకర్తలు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

మంత్రి పొన్నం మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లోనే ఒక రాజకీయ నాయకుడు గా మానవతా హృదయం కలిగిన రాహుల్ గాంధీ కు జన్మదిన శుభాకాంక్షలు. భారత్ జోడోయాత్ర ద్వారా దేశ వ్యాప్తంగా అందరూ కలిసి ప్రజాస్వామికంగా ఉండాలని నఫ్రత్ చోడో భారత్ జోడో అని ఎటువంటి విద్వేషాలతో బతకద్దని పిలుపునిచ్చిన వ్యక్తి. రాహుల్ గాంధీ గారు బావి భారత జన్ జడ్ ఆకాంక్షల ఘనంగా ప్రధాని కావాలి. రాహుల్ గాంధీ గారు భారతదేశానికి దిశా దశ మారుస్తారు. జిత్నే అబాది ఉత్నే ఇసెదరి అని దేశవ్యాప్తంగా బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలని ఆశతో ఎదురు చూస్తున్న సందర్భంలో రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ గారికి జన్మదిన సందర్భంగా వారికి ఆ భగవంతుడు అన్ని రకాల శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.



## మానేరు జలాశయాల్లో భారీగా తగ్గిన నీటి నిల్వలు

**కరీంనగర్ 19:** మానరు జలాశయాల్లో నీటి నిల్వలు భారీగా తగ్గిపోయాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న మానేరు జలాశయాల్లో ఆందోళనకర స్థాయికి నీటినిల్వలు చేరాయి. అప్పర్ మానేరులో 2 టీఎంసీకు గాను 0.661 టీఎంసీలు, మిడ్ మానేరులో 27.5 టీఎంసీకు గాను 7.4 టీఎంసీలు, లోయర్ మానేరులో 24 టీఎంసీలకు గాను 6 టీఎంసీల నీరు మాత్రమే ఉండడంతో, ఖరీఫ్ సీజన్ వేళ రైతులు కలవరపడుతున్నారు. దీనికి తోడు ఎల్నినో ప్రభావంతో వర్షాలు తగ్గే సూచనలు కనిపిస్తుండటంతో సాగునీరు, తాగునీటి నీటికి తీవ్ర ఇబ్బందులు తప్పవని అంచనా వేస్తున్నారు.



## ఆంధ్రప్రదేశ్ క్రాప్ వాల్యూ చైన్ క్లస్టర్లలో పెట్టుబడులు పెట్టండి

**ఐటిసి చైర్మన్ సంజీవ్ పూరితో మంత్రి నారా లోకేష్ భేటీ**

**కోల్ కత్తా 19:** ఐటిసి చైర్మన్ ఉ మేనేజింగ్ డైరక్టర్ సంజీవ్ పూరితో విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోల్ కతాలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్ హాస్పిటాలిటీ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పలు ప్రముఖ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయన్నారు. విశాఖపట్నంలో సుమారు 220 జాతీయ, అంతర్జాతీయ సంస్థలు పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకొని, ఇప్పటికే పనులు ప్రారంభించాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో కలసి క్రాప్ వాల్యూ చైన్ క్లస్టర్లలో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించాలని, వాతావరణ మార్పులను తట్టుకుని నిలబడగలిగే వంగడాల సృష్టి, అగ్రి ఫారెస్ట్రీ, ఆదర్శ గ్రామాల నిర్మాణంలో ఏపీతో కలసి పనిచేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఐటిసి చైర్మన్ సంజీవ్ పూరి



## సింగరేణి సమస్యలు పరిష్కరించాలి

- **నాణ్యమైన యంత్రాలను సమకూర్చాలి**
- **బాయిబాట కార్యక్రమానికి శ్రీధర్ బాబు ఆటంకాలు**
- **టిఆర్ఎస్ అధ్యక్షురాలు కవిత విమర్శలు**

బాయి బాట' కార్యక్రమం చేపడితే రాజకీయంగా తమను అడ్డుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు పోలీసులను ఏర్పాటు చేశారని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ఆరోపించారు. ఎంత అడ్డుకుంటే అంత బలంగా ముందుకు సాగుతామన్నారు. బాయిబాట కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం అడ్రియాల లాంగ్వాల్ ప్రాజెక్టును కవిత సందర్శించారు. కార్మికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అడ్రియాల లాంగ్వాల్ ప్రాజెక్టులో ఉద్యోగులకు సౌకర్యాలు, సరైన యంత్రాలు, పనిముట్లు ఏర్పాటు చేయాలని కోరారు. సింగరేణి కార్మికులకు ఎన్నికల్లో కాంగ్రెస్పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సింగరేణిలో క్వాలిటీ యంత్రాలు లేవు.. వారి భద్రతను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి కార్మికుల సమస్యలు, స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని ఎండగడుతూ ఆమె వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావుపై ఆమె చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. సింగరేణి కార్మికుల క్షేమమే తమకు ముఖ్యమని స్పష్టం చేసిన కవిత..

# రాహుల్ గాంధీ పుట్టినరోజు నాడే కాంగ్రెస్'రైతు డిక్లరేషన్'ను రేవంత్ సర్కార్ బొంద పెట్టింది

మొదటిపేజీ తరువాయి...

ధరకు కూడా కొనుగోలు చెయ్యదు అని తేల్చి చెప్పారు. కేంద్రం ఏ పంట కొనమంటే ఆ పంట, ఎంత కొనమంటే అంతే కొంటామని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేయడం రాహుల్ గాంధీ జన్మదినం సాక్షిగా రైతు డిక్లరేషన్కు బొంద పెట్టడమే. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలు గతంలో మాట్లాడుతూ ఎంతైనా వడ్లు పండించండి, పండించిందంతా మేమే కొంటాం అని రైతులను నమ్మబలికారు. నిన్న కేబినెట్ మీటింగ్ తర్వాత మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, పేపర్ మీద రాసుకొచ్చినదాన్ని జాగ్రత్తగా చదివి వినిపిస్తూ.. కేంద్రం మద్దతు ధర నిర్ణయించిన పంటలు ఎంత కొనమంటే, ఏది కొనమంటే అంతే కొంటామని చెప్పారు. ఇది పేపర్ల కేబినెట్ కాదు.. ఇది 'ఫెయిల్యూర్' కేబినెట్. రైతుల పట్ల ఏమాత్రం విశ్వాసం, నమ్మకం లేని విశ్వాస ఘాతకమైన కేబినెట్. ఎన్నికల ముందు చివరి గింజ వరకూ కొంటాం, రూ. 500 బోనస్ ఇస్తాం అని నమ్మించి, ఇప్పుడు బోనస్ లేదు, పంటలు కొనం అని కాంగ్రెస్ ప్రకటించడం రైతులను దారుణంగా మోసం చేయడమేనని అన్నారు. ఈ నిర్ణయానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో తన బాధ్యతల నుండి పూర్తిగా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నది. కేసీఆర్ రు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కేంద్రం కొన్నా, కొనకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే అన్ని పంటలూ కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఈ రైతు వ్యతిరేక నిర్ణయాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. వెంటనే ఈ నిర్ణయాన్ని బేషరతుగా ఉపసంహరించుకోవాలని రాష్ట్ర రైతాంగం పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఉత్తమ్ మాటల ప్రకారం కేంద్ర ప్రభుత్వం జొన్నలు, మక్కలు కొనదు. అంటే వచ్చే వానాకాలం నుంచి రాష్ట్ర ప్రభుత్వం కూడా మక్కలు, జొన్నలు కొనమని చేతులెత్తేసినట్టే. కానీ కేసీఆర్ ప్రభుత్వం మక్కలు, జొన్నలు కొని అండగా నిలిచింది. పప్పు దినుసులు, నూనె విత్తనాలైన కందులు, పెసలు, శనగలు, సన్ఫ్లవర్ లాంటి పంటలను కేంద్రం కేవలం 25 శాతం మాత్రమే కొనుగోలు చేస్తుంది. ఒక రైతుకు ఎకరాకు 12 క్వింటాళ్ల కందులు పండితే, అందులో మీరు 2.5 క్వింటాళ్లు కొని, మిగతా 9.5 క్వింటాళ్లను రైతు బయట మార్కెట్లో అమ్ముకోవాలా? పెసర్లు ఎకరాకు 6 క్వింటాళ్లు వస్తే కేవలం 2 క్వింటాళ్లు కొని మిగతాది



రైతు బయట అమ్ముకోవాలా? సన్ఫ్లవర్ ఎకరాకు 8-10 క్వింటాళు వస్తే రెండు మూడు క్వింటాళ్లు కొని మిగతావి బయట అమ్ముకోమంటావా? రైతుల కష్టాన్ని దళారుల పాలు చేయాలని చూస్తున్నావా రేవంత్ రెడ్డి? మన దగ్గర వరి విపరీతంగా పండుతుంది. 2021-22 లో కేసీఆర్ గారి హయాంలో రికార్డు స్థాయిలో 92 లక్షల టన్నులు పండితే, కేంద్రం కొనకపోయినా ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి కొనుగోలు చేసింది. ఈ సంవత్సరం కేంద్రం 50 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొంటామని ప్రకటించింది. అంటే వచ్చే సంవత్సరం నువ్వు అంతే కొని వదిలేస్తావా? రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను తడిగుడ్డతో గొంతు కోసి దారుణంగా మోసం చేసిందని ఆరోపించారు. మీకు కనీసం కాసింత రైతుల పట్ల ప్రేమ ఉన్నా, మీరు నిజమైన రైతు బిడ్డ అయితే తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. యూరియా విషయంలో అటు కేంద్రంలోని బీజేపీ, ఇటు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నాయి. ఎకరాకు రెండు యూరియా బస్తాలే ఇస్తామని కొత్తగా యాప్ పెట్టి, సర్క్యులర్ జారీ చేసి ఆ రెండు బస్తాల కోసం రైతులను అష్టకష్టాలు పెడుతున్నారు. కనీసం యూరియా సక్రమంగా ఇచ్చే తెలివి కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రైతులంటే ఎందుకింత చిన్నచూపు. రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో మిర్చి పంట పండుతుంది. దానికి ఎకరాకు ఐదారు బస్తాల యూరియా పడుతుంది. అలాంటిది రెండు బస్తాలు మాత్రమే ఇస్తే మిగతావి ఎక్కడికి పోవాలి. వరికి ఎకరానికి మూడు బస్తాలు అవసరమైతే రెండు ఇస్తామంటే రైతులు ఏం కావాలి. యాప్లు పెట్టి పోలీసు బందోబస్తు మధ్య పోలీస్ స్టేషన్లలో యూరియా పంచడం అత్యంత దారుణం. కేంద్ర ప్రభుత్వం అటు డీజిల్ ధరలు, ఇటు ఎరువుల ధరలు పెంచి రైతు మీద మోయలేని భారం మోపుతోంది, కానీ దానికి తగ్గట్టుగా మద్దతు ధర మాత్రం ఆ స్థాయిలో పెంచడం లేదు. ఎన్నికల ముందు అన్ని పంటలకు బోనస్ అన్నారు, తర్వాత వరికి మాత్రమే అన్నారు, ఆ తర్వాత సన్నాలకు మాత్రమే అన్నారు. ఆ సన్నాల్లో కూడా 33 రకాలకే బోనస్ అన్నారు. ఇప్పుడు నిన్నటి కేబినెట్ తర్వాత షావుకారు లెక్క చల్లగా కేవలం 7 రకాల సన్నాలకు మాత్రమే బోనస్ అంటున్నారు. ఆ 7 రకాల్లో బీపీటీ 520 లాంటి రకాలకు విపరీతమైన చీడపీడలు ఉంటాయి. దిగుబడి కూడా ఎకరానికి కేవలం 20 క్వింటాళ్లే వస్తుంది. అదే వేరే వరి రకం అయితే 30 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. తక్కువ దిగుబడి వచ్చే పంట వేస్తే రూ. 500 బోనస్ కంటే రైతే ఎక్కువ లాస్ అవుతాడు. బోనస్ ఇచ్చే రకాలను 33 నుంచి 7 రకాలకు ఎందుకు కుదించారో సమాధానం చెప్పాలి. పోయిన యాసంగికి రూ. 1200 కోట్ల బోనస్ ఎగ్గొట్టారు, ఈ వానాకాలం రూ. 700 కోట్ల బోనస్ ఎగ్గొట్టారు. ఇప్పటికే సగం మంది రైతులు మీరు చెప్పిన 33 రకాల సన్నాలకు సరిపడా నారు కూడా పోశారు, ఇప్పుడు ఆ రైతుల పరిస్థితి ఏంటి. కేసీఆర్ ఏనాడూ రైతుబంధు వేయడానికి మీటింగ్ పెట్టలేదు. సమయానికి ఎలాంటి ఆర్భాటం లేకుండా 11 విడతల్లో రూ. 74 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో వేశారు. కానీ రేవంత్ రెడ్డి ఎకరానికో మీటింగ్ పెడుతున్నాడు. మార్చి 22న సిద్దిపేటకు వచ్చి ఆర్భాటంగా ఒక ఎకరాకు వేశాడు. కేసీఆర్ జగిత్యాల వెళ్లగానే ఇంకో మీటింగ్ పెట్టి మరో ఎకరానికి వేశాడు, నిన్న మధిరలో ఇంకో ఎకరానికి ఇస్తామని ప్రకటించాడు. నర్మెట్టలో ఆయిల్ ఫ్యాక్టరీకి రిబ్బన్ కట్ చేయడానికి వచ్చి కనీసం సిగ్గు లేకుండా 45 రోజుల్లో రైతుబంధు పూర్తి చేస్తామని ఒట్టిగా మాటలు చెప్పావు రేవంత్ రెడ్డీ. 91 రోజులైనా నువ్వు చెప్పిన ఆ తొమ్మిది వేల కోట్లు ఇంకా రైతుల ఖాతాల్లో పడలేదని అన్నారు. ఎన్నికల ముందు రైతుబంధు రూ. 10,000 ఉంటే రూ. 15,000 ఇస్తామని చెప్పావు. కానీ 2024-25 వానాకాలం రైతుబంధు ఏ ఒక్క ఎకరానికి కూడా ఇవ్వకుండా గుండు సున్నా చేశావు. 2024-25 యాసంగికి మూడెకరాలకు ఇచ్చి మిగతా అందరికీ ఎగ్గొట్టారు. 2025-26 యాసంగికి రెండెకరాలకు ఇచ్చి మిగతా రైతులకు ఎగ్గొట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈ ఐదు పంటలు కలుపుకుని రైతుభరోసా కింద రైతాంగానికి ప్రభుత్వం బాకీ పడిన మొత్తం ఏకంగా రూ. 29,358 కోట్లు. రైతుబీమా గురించి నిన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతున్నారు. జనవరి నుంచి ఇప్పటివరకు ఏ జిల్లాకు వెళ్లినా రైతుబీమా ఆగిందా లేదా అన్నది మీరే సమాధానం చెప్పాలని అన్నారు.

## సింగరేణి పైన బీజేపీ చిల్లర రాజకీయాలు మానుకోవాలి

**సింగరేణిపైన మాట్లాడే నైతిక అర్హత బీజేపీకి లేదు**

**ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్**



**హైదరాబాద్19:** సింగరేణిలో పర్యటించే హక్కు బీజేపీ కి లేదు. సింగరేణి పైన బీజేపీ చిల్లర రాజకీయాలు మానుకోవాలని ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ మండిపడ్డారు. బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు పరం చేయాలని నిర్ణయించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్న బీజేపీ సింగరేణికి వెళ్తోంది. బీజేపీ ఎంత దౌర్భాగ్య స్థితిలో ఉందో దీని వల్ల అర్థమౌతోంది. సింగరేణి పైన బీజేపీ, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. రాజకీయ రహస్య మిత్రులు ఇద్దరు. సింగరేణి చుట్టు రాజకీయాలు చేస్తున్నారు. బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేస్తున్న విధానంపైన బీజేపీ సమాధానం చెప్పాలి. సింగరేణి ని ప్రైవేటీకరణ కు బీజేపీ ప్రభుత్వ ప్రయత్నాలపైన కిషన్ రెడ్డి సమాధానం చెప్పాలి. బొగ్గు గనుల ను ప్రైవేటీకరణ చేస్తున్న బీజేపీకి బొగ్గుల నిల్వలపైన మాట్లాడే అర్హత ఉంది. సింగరేణి ప్రైవేటికరణను అడ్డుకున్నది కాంగ్రెస్ పార్టీ. సింగరేణిని ఆదుకుంటున్నది కాంగ్రెస్ పార్టీ. బోనస్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. సింగరేణి భక్షకులను కార్మికులు నమ్మరు. మీలాంటి వాళ్లను కార్మికులు నమ్ముతారనుకోవడం పిచ్చి భ్రమ.. అందుకే చిల్లర రాజకీయాలు మానండని అన్నారు.

## ఆంధ్రప్రదేశ్ క్రాప్ వాల్యూ చైన్ క్లస్టర్లలో పెట్టుబడులు పెట్టండి

మొదటిపేజీ తరువాయి...

మాట్లాడుతూ... ఐటిసి సంస్థ ఇప్పటికే ఏపీలో స్పైసెస్ ప్రాసెసింగ్, గ్రీన్ లీఫ్ టుబాకో ప్రాసెసింగ్ ప్లాంట్లు (గుంటూరు), అగ్రి బిజినెస్ సెంటర్లు, నోట్ బుక్ మ్యానుఫ్యాక్చరింగ్ (గొల్లపూడి), ఐటి సొల్యూషన్స్, స్టార్ హోటల్స్ నిర్వహిస్తోందని తెలిపారు. సిఎస్ఆర్ నిధులతో సుస్థిర గ్రామీణాభివృద్ధి కార్యక్రమం ద్వారా 361 గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు పెద్దఎత్తున ఆర్ ఓ వాటర్ ప్లాంట్లను నిర్మించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ తాజా ప్రతిపాదనలను పరిశీలిస్తామని సంజీవ్ పూరి చెప్పారు.

## రాష్ట్రంలో ప్రభుత్వం కాదు... మాఫియా నడుస్తోంది..

మొదటిపేజీ తరువాయి...

ఇవాళ మల్కాజిగిరిలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు. జిల్లాలతో పాటు హైదరాబాద్ లోని మల్కాజిగిరిలోనూ ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టేందుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే ఇక్కడి సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపాలిటీలపై కూడా బీఆర్ఎస్ జెండా రెపరెపలాడటం ఖాయమని కేటీఆర్ వెల్లడించారు . తెలంగాణకు మళ్లీ మంచిరోజులు రావాలన్నా, హైదరాబాద్ అభివృద్ధి పట్టాలపై పరుగులు పెట్టాలన్న అది బీఆర్ఎస్ తోనే సాధ్యమని ప్రజలు గుండెలనిండా ఆశీర్వదిస్తున్నారని కేటీఆర్ అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి సారథ్యంలో రాష్ట్రంలో తొమ్మిదిన్నరేళ్లపాటు అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల మాదిరిగా ముందుకు సాగాయని కేటీఆర్ తెలిపారు. 2014 కు ముందు ఎండాకాలం వచ్చిందంటే చాలు కరెంట్ కష్టాలతో ప్రజలు అల్లాడిపోయే వారని గుర్తుచేశారు. అపార్ట్మెంట్లు, దుకాణాల వద్ద జనరేటర్ల మోత మోగేదని, ప్రజల జేబులు ఖాళీ అయ్యేవని తెలిపారు. పరిశ్రమలకు మూడురోజుల పాటు పవర్ హాలిడేలు ప్రకటిస్తే, ఇందిరా పార్క్ వద్ద ధర్నాలు చేసే దుస్థితి ఉండేదని కేటీఆర్ స్పష్టంచేశారు. కరెంట్ తోపాటు తాగునీటి కూడా తండ్లాట ఉండేదని, ఖైరతాబాద్ లోని జలమండలి ముందు ఖాళీ బిందెలతో ప్రతినిత్యం ధర్నాలు, నిరసనలు హోరెత్తిపోయేవని అన్నారు. కేసీఆర్ గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేప్టటిన ఆరు నెలల్లోనే ఆరు దశాబ్దాల కరెంట్ సమస్యను శాశ్వతంగా తీర్చారని, లక్ష కోట్లు ఖర్చుపెట్టి అటు వ్యవసాయానికి, ఇటు గృహ అవసరాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. హైదరాబాద్ వాసుల తాగునీటి కష్టాలను తీర్చి, ఏకంగా 25 వేల లీటర్ల వరకు ప్రతి ఇంటికి ఉచితంగా ఇచ్చిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారు అనే విషయాన్ని



గుర్తుచేశారు. సంక్షేమ రంగంలో స్వర్ణయుగాన్ని ఆవిష్కరించామని, 200 ఉన్న పెన్షన్ ను 2000 కు పెంచుకున్నామని, ఒక్క హైదరాబాద్ లోనే లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్లు కట్టామని తెలిపారు. మల్కాజిగిరిలోనే 3500 డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇచ్చుకున్నామని తెలిపారు. 15 లక్షల మంది ఆడబిడ్డల పెండ్లిళ్లకు కల్యాణలక్ష్మి కింద లక్ష రూపాయలు అందించి ఆదుకున్న మేనమామ కేసీఆర్ గారు అని వెల్లడించారు. ట్రెయిలర్ చూస్తేనే సినిమా హిట్టో, ఫట్టో చెప్పే రోజులివని, అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సగం సినిమా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్ అసమర్థ పాలనను చూసి తిట్టుకోని రోజు లేదని స్పష్టంచేశారు. అన్నం ఉడికిందా లేదా అని చెప్పడానికి మెతుకు చాలని, 30 నెలల్లో తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం ఆగం చేసిందని మండిపడ్డారు.

## గాంధీ సరోవర్ప్రాజెక్టు కు అనుమతి

మొదటిపేజీ తరువాయి...

ప్రాంతం పర్యావరణపరంగా పునరుజ్జీవం పొందడమే కాకుండా ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రజా స్థలాలు, సాంస్కృతిక కేంద్రాలు, పర్యాటక ఆకర్షణలు అందుబాటులోకి వస్తాయని ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, భారత సైన్యం అందిస్తున్న సహకారం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పాన్ షాపులపై పోలీసుల ఏకకాల తనిఖీలు

**కరీంనగర్ 19:** మాదకద్రవ్యాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలను అరికట్టేందుకు కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో శుక్రవారం కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు మరియు విద్యాసంస్థల పరిసరాల్లో ఉన్న పాన్ షాపులను లక్ష్యంగా చేసుకుని పోలీసులు ఏకకాలంలో మెరుపు దాడులు చేపట్టారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 99 పాన్ షాపులను పరిశీలించగా, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా, సిగరెట్లు తదితర వస్తువులను విక్రయిస్తున్న వారిపై తనిఖీల సందర్భంగా పోలీసు స్టేషన్ల వారీగా, కరీంనగర్ వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 11 కేసులు, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 13 కేసులు, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కేసులు, కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 3 కేసులు, హుజూరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో 8 కేసులు, కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు, జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 4 కేసులు, వీణవంక పోలీస్ స్టేషన్ పరిధిలో 1 కేసు, ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో 3 కేసులు నమోదు చేశారు. మొత్తం 99 పాన్ షాపులను తనిఖీ చేసి, నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా, సిగరెట్లు విక్రయిస్తున్న వారిపై 52 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్



కమిషనర్ గౌష్ ఆలం, మాట్లాడుతూ. యువతను మాదకద్రవ్యాలు మరియు హానికరమైన పొగాకు ఉత్పత్తుల బారిన పడకుండా కాపాడేందుకు పోలీస్ శాఖ నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. విద్యాసంస్థల పరిసరాల్లో నిషేధిత వస్తువుల విక్రయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు.

## మైనర్ల డ్రైవింగ్ను క్షమించేది లేదు

మొదటిపేజీ తరువాయి...

శుక్రవారం హైదరాబాద్లోని రవీంద్రభారతిలో 'స్కూల్ పిల్లల భద్రత'పై స్కూల్ యాజమాన్యాలు, సంబంధిత శాఖలతో ట్రాఫిక్ పోలీసులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సిటీ పరిధిలో 3500లకు పైగా స్కూల్స్ ఉన్నాయని, వీటిలో 12 లక్షలకు పైగా విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. సేఫ్ స్కూల్ ఎన్విరాన్మెంట్ క్రియేట్ చేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పాటించడం అన్నది అలవాటుగా మారాలని సూచించారు. విద్యాసంస్థల్లో ర్యాంక్స్ ఇంపార్టెంట్ కాదని.. సేఫ్ ఎన్విరాన్మెంట్ ముఖ్యమని సీపీ స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్లో స్కూల్ బస్సు డ్రైవర్లు పట్టుబడుతున్నారని తెలిపారు. విద్యార్థులు స్కూల్కు ఏ విధంగా వస్తున్నారనే దానిపై స్కూల్ యాజమాన్యం వద్ద పూర్తి రూట్మ్యాప్ ఉండాలన్నారు. పిల్లలు పాఠశాలకు వస్తున్నారంటే.. ఏం జరిగినా స్కూల్ యాజమాన్యానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్పై నిఘా ఉంచాలని సీపీ సూచించారు. పిల్లలపై టీచర్స్, పేరెంట్స్ పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. స్కూల్ పరిసరాల్లో ఖచ్చితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. స్కూల్ పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మడం నేరమని... దేశవ్యాప్తంగా ప్రతిరోజు 45 మంది విద్యార్థులు యాక్సిడెంట్లో చనిపోతున్నారని, యాక్సిడెంట్లు మర్డర్ల కంటే ప్రమాదకరమన్నారు. అందుకే స్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్పై అవగాహన కల్పించాలని సీపీ సజ్జనార్ వెల్లడించారు.

## కవ్వంపల్లి ఆధ్వర్యంలో ఘనంగా రాహుల్గాంధీ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ 19:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్సభ లో కాంగ్రెస్ పక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం గాంధీ భవన్లో టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిని చేయడమే మనందరి లక్ష్యం కావాలన్నారు. ఈ దిశగా పార్టీ శ్రేణులంతా క్షేత్రస్థాయిలో గట్టి కృషి చేయాలన్నారు. దేశ రాజకీయాల్లో విలువలతో కూడిన నాయకత్వానికి రాహుల్ గాంధీ ప్రతీకగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, సామాజిక న్యాయం సాధన కోసం ఆయన నిరంతరం పోరాటం చేస్తున్నారని కొనియాడారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో దేశానికి దూరదృష్టి కలిగిన, ప్రజల సంక్షేమం పట్ల అంకితభావంతో పనిచేసే నాయకత్వం అవసరమని, ఆ లక్షణాలన్నీ రాహుల్ గాంధీలో మెండుగా ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశంలోని యువత, రైతులు, కార్మికులు, మహిళలు, వెనుకబడిన వర్గాల సమస్యలను

## సింగరేణి సమస్యలుపరిష్కరించాలిల

మొదటిపేజీ తరువాయి...



ప్రస్తుతం సింగరేణిలో కార్మికులకు కనీస నాణ్యత కలిగిన యంత్రాలు అందుబాటులో లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే బొగ్గు గని కార్మికుల భద్రతను ప్రస్తుత ప్రభుత్వం గాలికొదిలేసిందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో సింగరేణి కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డిని హరీష్ రావే కాపాడుతున్నారు సంచలన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. స్థానిక మంత్రి శ్రీధర్ బాబు వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. తాము సింగరేణి ప్రాంతాల్లో పర్యటిస్తుంటే మంత్రి శ్రీధర్ బాబు కావాలనే తమ పర్యటనలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకుంటూ, ఈ వ్యవహారం ద్వారా శ్రీధర్ బాబు రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్నారని విమర్శించారు.

జననినాదం
శనివారం 20 జూన్ 2026

# సెల్ టవర్లు, ఫైబర్ నెట్‌వర్క్ పనులు వేగవంతం చేయాలి

**: జిల్లా కలెక్టర్ కె.హరిత**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 19:** జిల్లాలో టెలికాం సేవలను మరింత మెరుగుపరిచేందుకు సెల్ టవర్ల నిర్మాణం, ఆప్టికల్ ఫైబర్ కేబుల్ విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ కె. హరిత సంబంధిత అధికారులకు, టెలికాం సంస్థల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు మారుమూల ప్రాంతాల ప్రజలకు కూడా నాణ్యమైన మొబైల్, ఇంటర్నెట్ సేవలు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో డిజిటల్ సేవలు కీలక పాత్ర పోషిస్తున్నందున టెలికాం మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటికే మంజూరైన సెల్ టవర్ల నిర్మాణం, ఫైబర్ నెట్‌వర్క్ విస్తరణ పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, భూ సమస్యలు, అనుమతులు తదితర అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నిరంతరాయ కమ్యూనికేషన్ సేవలు అందించేందుకు టెలికాం సంస్థలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ వినయ్, బీఎస్ఎన్ఎల్, జియో, ఎయిర్‌టెల్ తదితర టెలికాం సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**విద్యార్థుల అభివృద్ధికి నిరంతర సహకారం**

**అబినవ్ సర్దార్ కేతావత్**



**జననినాదం, సిరికొండ 19:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని హీరో అబినవ్ సర్దార్ కేతావత్ అన్నారు. సిరికొండ మండలంలోని కోసు పటేల్‌గూడ గ్రామంలో నూతన ప్రభుత్వ పాఠశాల ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం నిర్వహించిన ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత రెండేళ్ల క్రితం కోసు పటేల్‌గూడ గ్రామాన్ని దత్తత తీసుకున్నానని, గ్రామంలోని చిన్నారులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో తన సొంత నిధులతో పాఠశాల భవనం నిర్మించినట్లు తెలిపారు. గ్రామ పిల్లలు చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్య ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, విద్యార్థుల భవిష్యత్ కోసం అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్రం రాం, ఉపాధ్యాయులు, గ్రామ పటేల్ కుమరం రావుజీ, దేవరి కుమరం జంగుబాపు, మహాజన్ కోరెంగ్ వాగు, కర్భరి కుమరం కోసేరావ్, కుమరం యాదవరావు, గ్రామ పెద్దలు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటరు సవరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**: కలెక్టర్ హరిత**




**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 19:** జిల్లాలో ఈ నెల 25 నుంచి జూలై 24 వరకు నిర్వహించనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా, పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 22న గ్రామ పటేళ్లు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌వోలు), వాలంటీర్లతో వర్చువల్ సమావేశాలు నిర్వహించి ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. సవరణ కార్యక్రమంపై పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపడతామని చెప్పారు. బూత్ స్థాయి అధికారులకు అవసరమైన ఎన్యుమరేషన్ ఫారాలు, ఇతర సామగ్రి అందజేస్తామని, ప్రతి ఇంటిని సందర్శించి వివరాలు సేకరించే ప్రక్రియను ప్రతిరోజూ పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో సవరణ కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన, భూభారతిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించి, వాటి పరిశీలనను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కంచెలో స్వప్నం

చంద్రునికి కూడా మచ్చలు ఉన్నాయి
అయినా అది ప్రకాశిస్తుంది.
అందరూ దానిని ప్రేమిస్తారు.
వెన్నెల కాంతి లో అందమైన ప్రపంచం
మిణుగూరు పురుగుల తో మరింత
అందము తోడు అవుతుంది. పున్నమి వేళ
అందరికీ సంతోషం పంచే ఆ జాబిల్లి
ఆమె హృదయానికి మాత్రం
చీకటినే అందించింది...
ఆమె అవసరాల వెనుక ఉన్న
కారణాలనుఅవమానం అనే పేరుతో
మసకబార్చినంది ఈ సమాజం...
వైశ్య అన్ని ఒక మచ్చ తో ఆమె నీ చిన్న
చూపు చేస్తున్నారు.
ఆమె ఆ వెన్నెల అయ్యి కాంతి నీ ఇస్తే
చంద్రుడిని దాని గుర్తుల ద్వారా తీర్పు
ఇచ్చినట్లే, వారు ఆమె గతాన్ని బట్టి
ఆమెను తీర్పు చెప్పారు.
అయినప్పటికీ ఇద్దరూ చీకటిని వెలిగిస్తారు.
చంద్రునికి కూడా మచ్చలు ఉన్నాయి
అయినా అది ఆకాశాన్ని వెలిగిస్తుంది...
అందరూ దానిని ప్రేమిస్తారు,
దాని లోపాలను కాదు దాని వెలుగునే
చూస్తారు. వెన్నెల కాంతిలో ఈ ప్రపంచం
స్వప్నాల్లా మెరుస్తుంది, మిణుగురు
పురుగుల చిన్న మెరుపులుఅ అందానికి
చప్పుళ్లు వేస్తాయి... పున్నమి రాత్రి
అందరికీ ఆనందం పంచే ఆ జాబిల్లి
ఒక అమ్మాయి జీవితంలోకి వచ్చేసరికి
ఎందుకో చీకటిగా మారుతుంది...
ఆమె నవ్వు వెనుక బాధ ఉన్నా
ఆమె అవసరాల వెనుక ఆత్మగౌరవం
ఉన్నాసమాజం మాత్రంఅవమానం
అనే ముద్ర వేసిఆమె స్వప్నాలను
శిక్షిస్తుంది...ఆమె నవ్వు వెనుక
బాధ ఉన్నాఆమె అవసరాల
వెనుక ఆత్మగౌరవం ఉన్నా
సమాజం మాత్రంఅవమానం
అనే ముద్ర వేసిఆమె స్వప్నాలను
శిక్షిస్తుంది...మచ్చలున్న



చంద్రుడిని ప్రేమించే ఈ ప్రపంచం
ఒక అమ్మాయిగాయాలను ఎందుకు
అంగీకరించదువెలుగు అందరికీ
హక్కు అయితేఆమెకే ఎందుకు నిషేధం
చంద్రుడు మచ్చలతోనే ప్రకాశిస్తే

**ఆంద్ర హర్షిత రెడ్డి**
**శ్రీ సత్య సాయి జిల్లా**

# రాహుల్ జన్మదిన వేడుకలు ఘనం

**కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన నేతలు**



**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 19:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి అజ్మీర శ్యాంనాయక్ కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ప్రేమ, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర ద్వారా దేశ ప్రజలను ఏకం చేస్తూ యువత, రైతులు, కార్మికులు, మహిళల సమస్యలను జాతీయ స్థాయిలో ప్రస్తావించారని కొనియాడారు. ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రజా నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. దేశానికి సమర్థవంతమైన నాయకత్వం అందించే సామర్థ్యం రాహుల్ గాంధీకి ఉందని, ఆయన ఆశయాల సాధనకు పార్టీ శ్రేణులు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అనిల్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల మంగ, వైస్ చైర్మన్ గాజుల రవీందర్, డీసీసీ ఉపాధ్యక్షుడు తరుఖ్, ప్రధాన కార్యదర్శులు గాద వేణి మల్లేశ్, సోమయ్య, నాంపల్లి శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అబ్దుల్లా భాయ్, కౌన్సిలర్ జాడి వినోద్, డైరెక్టర్లు మారుతి పటేల్, విశ్వనాథ్, జక్కన్న, వాంకిడి ఉపసర్పంచ్ దీపక్‌తో పాటు విజయ, తన్ను భాయ్, ఇల్లూరి రాము, హరీష్, భానుచందర్, నైతం మోహన్, నిజాం, శంకర్ పటేల్, ఇమ్రాన్, నైతం ప్రభాకర్, ఎరగల సాయి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**కెరమెరి,సిర్పూర్(యు) లో....**



లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం కెరమెరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పాల్గొని కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, రైతులు, పేదల సంక్షేమం కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, రాహుల్ గాంధీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాజిద్ దేశముఖ్, ఉపసర్పంచ్ వాగ్మరే శ్రీకాంత్, సుజాయిత్ ఖాన్, రాథోడ్ సుదర్శన్, గిడ్డప్ప, జగన్నాథ్ రావు, ఆత్రం తిరుపతి, మడావి రాజు దిలీప్, దండుగుల వెంకటి, దుర్గం వినేష్, అయూబ్ ఖాన్, గంటేవాడ్ మురళి, నార్నూర్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు షేక్ మొహమ్మద్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యక్రమంలో సిర్పూర్(యు) మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆత్రం శంకరరావు కొమురంభీం జిల్లా డిసిసి ఎక్స్యూటివ్ మెంబర్ సుద్దాల శ్రీనివాస్ ధనోర సర్పంచ్ స్పందన భూపత్, పాములవాడ సర్పంచ్ అంభరావు, బుర్నూర్ సర్పంచ్ గణపత్ రావు, సిర్పూర్ యు ఉప సర్పంచ్ రాము, మహాఘువ్ సర్పంచ్ జానరావు, ,సోయం మొతిరం, సేద్మకి నాగోరావ్, కోట్నాక నాగోరావ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లచ్చన్న, కుమార దేవిదాస్,మెస్రం జగ్గారావు, ఆత్రం కాశీరాం మడవి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# సర్వేకు స్పీడ్ పెంచండి

**నకలు లేని గిరిజన భూములు, సదా బైనామా దరఖాస్తుల పరిష్కారంపై కలెక్టర్ హరిత ఫోకస్**
**నెలాఖరులోగా పెండింగ్ కేసులు క్లియర్ చేయాలని ఆదేశం**




**జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 19:** జిల్లాలో నకలు లేని గిరిజన భూములు, సదా బైనామా దరఖాస్తులు, భూ సంబంధిత పెండింగ్ సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అధికారులు, సర్వేయర్లతో కలిసి భూముల సర్వే పురోగతిని సమీక్షించారు. గ్రామాల వారీగా భూ సమస్యలను గుర్తించి సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన సిబ్బందితో పనులు పూర్తి చేయాలని సూచించారు. సదా బైనామా దరఖాస్తులను నెలాఖరులోగా పరిశీలించి అర్హులైన వారికి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన భూ సంబంధిత దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.
భూ హక్కుల పరిరక్షణతో పాటు ప్రజలకు పారదర్శక సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్, రెవెన్యూ శాఖ అధికారులు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో బాటలో పవర్‌గూడ

**సర్పంచ్ రాజేందర్ చొరవతో పలు పనులు**
**గ్రామస్తుల నుంచి ప్రశంసలు**



**జననినాదం,జైనూర్ , సిర్పూర్(యు), 19:** జైనూర్ మండలంలోని పవర్‌గూడ గ్రామపంచాయతీ అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోంది. గ్రామ సర్పంచ్ తోడసం రాజేందర్ నాయకత్వంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతూ గ్రామ రూపురేఖలు మారుతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొంటున్నారు. సర్పంచ్ తోడసం రాజేందర్ మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో గ్రామానికి అవసరమైన నిధులను సమీకరించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. డీఎంఎఫ్‌టీఎ నిధులతో గ్రామంలోని సవారి పీరీల వద్ద భక్తులు, గ్రామస్తులకు ఉపయోగపడేలా షెడ్ నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామంలో తాగునీటి సరఫరా, అంతర్గత రహదారుల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సదుపాయాల మెరుగుదలతో పాటు ప్రజలకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పవర్‌గూడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని చెప్పారు. గ్రామాభివృద్ధికి సర్పంచ్ తీసుకుంటున్న చొరవపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ముందుండి పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రస్తుతం గ్రామంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగకరంగా మారుతున్నాయని తెలిపారు.

# నూతన ఎస్సైకు కాంగ్రెస్ నాయకుల సన్మానం



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 19:** కెరమెరి పోలీస్ స్టేషన్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సైను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పోలీసు-ప్రజల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని అన్నారు.
సన్మానానికి స్పందించిన ఎస్సై ప్రజల సహకారంతో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ చట్టబద్ధమైన పాలనకు కట్టుబడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సుజాయిత్ ఖాన్, రాథోడ్ సుదర్శన్, ఉప సర్పంచ్ వాగ్మారె శ్రీకాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాజిద్ దేశ్ ముఖ్, గిడ్డప్ప, జగన్నాథ్ రావు, దిలీప్, మురళి,అయూబ్, వెంకటి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ధనోరా సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఒకరి మృతి.. మరొకరికి తీవ్ర గాయాలు**



**జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి 19:** కెరమెరి మండలం ధనోరా గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల వివరాల ప్రకారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం తీవ్రతకు ఒకరు అక్కడికక్కడే మృతిచెందినట్లు సమాచారం. మరో వ్యక్తికి తీవ్ర గాయాలతో పాటు అధిక రక్తస్రావం కావడంతో స్థానికులు వెంటనే స్పందించి ప్రాథమిక సహాయక చర్యలు చేపట్టారు. అనంతరం బాధితుడిని చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. మృతుడు తిర్యాణి మండలానికి చెందిన వ్యక్తి కాగా,ప్రమాదం లో కెరమెరి మండలంలోని సూర్ధపూర్ గ్రామానికి చెందిన యువకుడిగా ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం.ఈ ఘటనతో ధనోరా గ్రామ పరిసర ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# చెరువుల పూడికతీత పనుల పరిశీలన



**జననినాదం,సిర్పూర్ (యు) 19:** మండల పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద చేపట్టిన చెరువుల పూడికతీత పనులను సర్పంచ్ ఆత్రం ఓం ప్రకాష్, టెక్నికల్ అసిస్టెంట్ దశరథ్ రాథోడ్ శుక్రవారం పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును, కూలీల హాజరును క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టెక్నికల్ అసిస్టెంట్ దశరథ్ రాథోడ్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు పూడికతీత పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనులను నాణ్యతతో నిర్వహించాలని క్షేత్ర సహాయకులు, కూలీలకు సూచించారు. కూలీలు ఉదయాన్నే పనులకు హాజరై ఎండ తీవ్రత పెరగకముందే పనులు పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ వంటి సౌకర్యాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకుని గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

# భూధార్ సర్వే వేగవంతం చేయాలి

**భూ దరఖాస్తుల పరిష్కారంలో జాప్యానికి తావులేదు**



**జననినాదం, నిర్మల్ 19:** భూధార్ సర్వేను పకడ్బందీగా నిర్వహించి, భూ సంబంధిత దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాల్లో భూధార్ సర్వే చేపట్టేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయడంతో పాటు సర్వేయర్లను ఈ ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని, భూభారతి దరఖాస్తులను నిర్ణీత 60 రోజుల గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మాట్లాడుతూ భూధార్ సర్వే నిర్వహణకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయడంతో పాటు భూభారతి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్వో రాథోడ్ రమేష్, ఏడి ల్యాండ్ సర్వేయర్ నరసింహమూర్తి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సికిల్ సెల్‌పై అవగాహనే ఆయుధం

**చోర్‌పల్లిలో ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవ కార్యక్రమం**



**జననినాదం,సిర్పూర్ (యు) 19:** ప్రపంచ సికిల్ సెల్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం చోర్‌వల్లి గ్రామపంచాయతీ పరిధిలో సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు వ్యాధి లక్షణాలు, ముందస్తు గుర్తింపు, నివారణ చర్యలు, చికిత్స విధానాలు, జన్యుపరమైన అంశాలపై వైద్య సిబ్బంది వివరించారు. గిరిజన కుటుంబాల్లో సికిల్ సెల్ వ్యాధి ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వ్యాధిని ముందస్తుగా గుర్తించడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని తెలిపారు. సికిల్ సెల్ రహిత సమాజ నిర్మాణానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మార్సకోలా అనసూయ జూగాదిరావు, గ్రామ కార్యదర్శి వీరబాబు, ఎంఎల్‌హెచ్‌పీ సూపర్‌వైజర్ రంజిత్, ఏఎన్ఎం చంద్రకళ, ఆశా కార్యకర్త సుశీల, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 19:** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఇతర విద్యాసంస్థల భవనాలు, గ్రామపంచాయతీలలో వి.ఓ. భవనాలు, పంచాయతీ కార్యాలయాల భవనాలు, అంగన్వాడి కేంద్ర భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, టి.జి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో భవన నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్, వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో విద్యాసంస్థల భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. నిర్మాణ దశలకు సంబంధించి యు.సి. లు సమర్పించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన రహదారుల నిర్మాణం, వి. ఓ. భవనాలు, పంచాయతీ కార్యాలయ భవనాలు, అంగన్వాడి కేంద్ర భవనాల నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం డి ఈ లు, ఎ.ఈ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సాదా బైనమా దరఖాస్తుల పరిశీలన పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు**



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 19:** జిల్లాలో సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను అనుసరించి పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి, చెన్నూర్ మండలాల తహసిల్దార్ కార్యాలయాలను బి సెక్షన్ సూపరింటెండెంట్ తో కలిసి సందర్శించి సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం,భూభారతి పెండింగ్ దరఖాస్తులు, భూ సేకరణ సంబంధిత అంశాలపై కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు.ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ ఇతర సేవలను ద్వారా నిబంధనల ప్రకారం భూ సంబంధిత సర్వీసులను వేగవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓటర్ జాబితా ప్రత్యక్ష సమగ్ర సవరణ కార్యక్రమం - హెల్ప్ డెస్క్ ని సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ నెల 25వ తేదీ నుంచి నిర్వహించనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి

**ఆదివాసీ టైగర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రావు**

**జిల్లా, మండల ఆదివాసీ టైగర్ సేన నూతన కమిటీ ఎన్నిక**



**జననినాదం,తిర్యాణి 19:** ఆదివాసీ హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని ఆదివాసీ టైగర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం తిర్యాణి మండలంలో రాష్ట్ర అధ్యక్షుడు కోట్నాక కిషన్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంధోర్ ధర్ము ఆధ్వర్యంలో ఆదివాసీ టైగర్ సేన నూతన జిల్లా, మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోవ శంకర్, సహాయక కార్యదర్శిగా రాయిసిడం గౌర్యకుమార్, ప్రచార కార్యదర్శిగా కొట్నాక దౌలత్ రావును ఎన్నుకున్నారు. తిర్యాణి మండల అధ్యక్షుడిగా కోట్నాక గణపతి, ఉపాధ్యక్షులుగా మడావి హనుమంతు, కోట్నాక భీంరావు, ప్రధాన కార్యదర్శిగా జగ్కన జంగు ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా మార్సకోల లింగారావు, ఉయ్క కేశవరావు, ప్రచార కార్యదర్శులుగా ఆత్రం సంతోష్, ఆడ కిషన్, సంస్కృతి కార్యదర్శిగా కుర్సింగ బర్లార్ష, కోశాధికారిగా ఆత్రం నాగేష్, సహాయక కార్యదర్శిగా రాయి సీడం గంగు, గౌరవ అధ్యక్షుడిగా వేడామ తుకారాం ఎంపికయ్యారు.ఈ సందర్భంగా కిషన్‌రావు మాట్లాడుతూ ఆదివాసీల సమస్యల పరిష్కారం, అటవీ హక్కుల సాధన, యువత చైతన్యవంతం కోసం సంఘం నాయకులు కృషి చేయాలన్నారు. గ్రామస్థాయి నుంచి ఆదివాసీల ఐక్యతను బలోపేతం చేస్తూ వారి హక్కుల కోసం నిరంతరం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, ఆదివాసీ యువకులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది

**విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పెందోర్ మహేందర్**


**విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ**



**జననినాదం, సిరికొండ 19:** పిల్లల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాదని విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు పెందోర్ మహేందర్ అన్నారు. నూతన విద్యా సంవత్సరం సందర్భంగా శుక్రవారం రిమ్మ గ్రామ ప్రీ-ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రిని ఆయన పంపిణీ చేసిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రీ-ప్రైమరీ దశ నుంచే పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంపొందిస్తే ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఇటీవల ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు స్వీకరించిన పెందోర్ స్వప్నను, ఆయాగా విధులు నిర్వహిస్తున్న పెందోర్ మమతను అభినందిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని కోరారు. గ్రామ ప్రజలు విద్యాభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవార్ బల్వాన్, గ్రామ పటేల్ సిడం శంకర్, సర్పంచ్ పెందోర్ జాంగుబాయి గుణవంతరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సికిల్ సెల్‌పై అవగాహన కార్యక్రమాలు

**పాఠశాలల్లో స్క్రీనింగ్ పరీక్షలు.. చైతన్య ర్యాలీలు**



**జననినాదం,తిర్యాణి 19:** ప్రపంచ సికిల్ సెల్ దినోత్సవం-2026 సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు తిర్యాణి, రొంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన, స్క్రీనింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. భీంపూర్ ఎంపీపీ పాఠశాల, రొంపల్లి ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలకు వ్యాధి లక్షణాలు, ముందస్తు గుర్తింపు, నివారణ చర్యలు, చికిత్స, నిర్వహణపై ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల నుంచి రక్త నమూనాలు సేకరించి సికిల్ సెల్ నిర్ధారణ కోసం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా తగిన చికిత్స అందించి ఆరోగ్య సమస్యల తీవ్రతను తగ్గించవచ్చని, సికిల్ సెల్ వ్యాధిపై అవగాహనతో పాటు ముందస్తు నిర్ధారణకు ప్రాధాన్యం ఇవ్వాలని వైద్య అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పల్లవి, డీడీవో డాక్టర్ యశ్వంత్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కౌటిల్య, ఆర్‌బీఎస్‌కే మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్‌యూఓ వీరేశం, హెచ్‌ఈఓ కాంతలీల, సూపర్వైజర్, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, ఆర్‌బీఎస్‌కే, పీఎంజేఏఎన్‌ఎమ్‌ఏఎన్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ఓం సాయ్ మెడికల్, డే కేర్ క్లినిక్**

**ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



**జననినాదం, ఉట్నూర్ 19:** ఏజెన్సీ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో వైద్యులు సేవాభావంతో పనిచేయాలని నిర్మల్ డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఉట్నూర్ మండలంలోని పాత ఉట్నూర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఓం సాయ్ మెడికల్ డే కేర్ క్లినిక్ను శుక్రవారం ఆయన ఉట్నూర్ సర్పంచ్ అనితతో కలిసి టెంకాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదూర గ్రామాల ప్రజలకు వైద్య సేవలు సులభంగా అందేలా క్లినిక్ నిర్వహణ ఉండాలని సూచించారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఈ క్లినిక్ కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. క్లినిక్ నిర్వాహకులు డాక్టర్ సంతోష్‌తో పాటు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఉట్నూర్ మండల కాంగ్రెస్ నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



జననినాదం, తిర్యాణి 19: కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గంబీరావుపేట సర్పంచ్ జుమ్మిడి కిష్టయ్య నివాసంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.దేశ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న రాహుల్ గాంధీ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆయన జన్మదిన వేడుకలను నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు.పార్టీ బలోపేతం కోసం అందరూ ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, గంబీరావుపేట సర్పంచ్ జుమ్మిడి కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.